క్లుప్తంగా

క్యాన్సర్ బాధితుడికి సాయం


ఇంజక్షన్లు అందజేస్తున్న దాత

శ్రీకాకుళం కల్చరల్ : లివర్ కేన్సర్‌తో బాధపడుతున్న అంపోలుకు చెందిన హేమంత్‌కుమార్‌కు పెద్దపాడు గ్రామానికి చెందిన పళ్ల అప్పలసూరి మనవడు బొట్ట సాయికుమార్ మంగళవారం ఖరీదైన రెండు ఇంజక్షన్లను రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జేసీఐ మణిశర్మ, ఉర్లం శివతేజ, కరగాన పూర్ణ చంద్రరావు, బొచ్చ జగదీష్, బి.చిన్మయరావు, బి.సతీష్, జి.రమణ పాల్గొన్నారు.

చినరావుపల్లిలో గ్రామదేవత ఉత్సవాలు

ఎచ్చెర్ల క్యాంపస్ : మండలంలోని సంత సీతారాంపురం గ్రామ పంచాయతీ చినరావుపల్లిలో మంగళవారం గ్రామదేవత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనాలు, ముర్రాటలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పులివేషాలు, పగటి వేషాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

రోగులకు పండ్లు పంపిణీ

రణస్థలం: ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మంగళవారం కొండములగాం సీహెచ్‌సీలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత


కుటుంబ సభ్యులకు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు

ఎచ్చెర్ల క్యాంపస్ : నాగావళి నదిలో ఈ నెలీ 2న చేపల వేటకు వెళ్లిన బొంతలకోడూరు పంచాయతీ పాతదిబ్బలపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు కొమర జంగమయ్య గల్లంతై మృతి చెందాడు. ఈ కుటుంబానికి ఎచ్చెర్ల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం సేవా పర్వ్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.ఐదు లక్షల చెక్కును ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చౌదరి నారాయణమూర్తి, మాడుగుల వీరభద్రస్వామి, లావేటి అన్నారావు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఎచ్చెర్ల: లావేరు మండలం గుమడాంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త ముప్పిడి శ్రీరాములు, అతని తండ్రి ముప్పిలి సూర్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం పరామర్శించారు. ఈయనతో పాటు ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు జగ్గురోతు తవిటినాయుడు, దురగాసి ధర్మారావు, నాయకులు నాగం కనకరాజు, రాజబాబు, రాంబాబు, పిన్నింటి రమణ, మహంతి సత్యనారాయణ ఉన్నారు.

క్లబ్ సభ్యులకు అభినందనలు


కార్యకర్తలను పరామర్శిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): దోమల నివారణ చర్యలపై హర్షవల్లి లయన్స్ క్లబ్ ముద్రించి పంపిణీ చేసిన కరపత్రాన్ని చదివి జిల్లా కలెక్టర్ దినకర్ పుండ్కర్ అభినందించినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు హారికా ప్రసాద్, అధ్యక్షుడు వావిలాపల్లి జగన్నాథంనాయుడు మంగళవారం తెలిపారు. ప్రజలకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని కలెక్టర్ సూచించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల పరామర్శ


బెల్లాన చంద్రశేఖర్ తల్లిని పరామర్శిస్తున్న సాయికుమార్

రణస్థలం: విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తల్లి అనారోగ్యంతో బాధపడుతుండటంతో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ మంగళవారం చీపురుపల్లి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు చినరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, కిల్లారి రమణ, పిన్నింటి లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

‘స్వచ్ఛత’తోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే వ్యాధులు దరి చేరవని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామాల్లో చెత్తాచెదారాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


గార: శ్రీకూర్మంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, నాయకులు, కార్మికులు


శ్రీకాకుళం రూరల్: నైరా పాఠశాల విద్యార్థులతో సర్పంచ్ అరవల రామప్రతాప్, ఉపాధ్యాయులు


శ్రీకాకుళం రూరల్: కల్లేపల్లిలో చెత్త తొలగింపజేస్తున్న సర్పంచ్ గంగు నరేంద్రకుమార్


అరసవల్లి: ఆదిత్యాలయం వద్ద చెత్త తొలగిస్తున్న ఈవో రమేష్‌బాబు, సిబ్బంది


ఎచ్చెర్ల క్యాంపస్: దుప్పలవలసలో స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ


ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరంలో విద్యార్థుల మానవహారం


ఎచ్చెర్ల: లావేరు ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞచేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు



శ్రీకాకుళం రూరల్: సింగుపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్


జి.సిగడాం: ఆనందపురంలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న నాయకులు


రణస్థలం: జె.ఆర్.పురంలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీలో ఎమ్మెల్యే ఎన్ఈఆర్


జి.సిగడాం: కార్మికులకు మందులు అందిస్తున్న ప్రత్యేకాధికారి రాజేంద్రప్రసాద్

సాగునీరు ప్రశ్నార్థకం

- నారాయణపురం కుడికాలువలో అడుగంటిన నీరు
- ఆందోళనలో రైతులు


నవభారత్ సమీపంలో నారాయణపురం కుడికాలువలో నీటి ప్రవాహ దుస్థితి

ఎచ్చెర్ల క్యాంపస్: ఇటీవల కురిసన వర్షాలకు ఉధృతంగా ప్రవహించిన నారాయణపురం కుడికాలువ ప్రస్తుతం వెలవెలబోతోంది. నీరు అడుగంటడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఎచ్చెర్ల మండల పరిధిలో 7175 ఎకరాలలో వరి సాగవుతోంది. ప్రస్తుతం సాగునీరు ప్రశ్నార్థకంగా మారడంతో పంటలు చేతికి వస్తాయా? లేదా? అన్న ఆందోళన రైతుల్లో ప్రారంభమైంది. ఏటా నారాయణపురం కుడికాలువ పరిధిలో సాగునీటి సమస్య ఉన్నా ఈ ఏడాది పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఆయకట్టు ప్రారంభంలో ఇసుక మేటలు వేయటంతో కాలువలోకి నీరు రావటం లేదు. వస్తున్న నీరు ప్రారంభంలోని సంతకవిటి, పొందూరు మండలాలకు మాత్రమే సరిపోతోంది. కొన్ని రోజుల క్రితం బంగాళాఖాతంలో వాయుగుండం నేపథ్యంలో ఉధృతంగా ప్రవహించిన కాలువ ప్రస్తుతం ఎండిపోయే పరిస్థితికి చేరుకుంది. దీంతో ఎచ్చెర్ల మండలంలో కాలువ కింద ఆయకట్టు భూములున్న ఫరీదుపేట, ఇబ్రహింబాద్, పూడివలస, తమ్మినాయుడుపేట, కుశాలపురం, తోటపాలెం, పొన్నాడ, కొత్తపేట, ముద్దాడ, కొంగరాం, ధర్మవరం, భగీరథపురం, ఓలేటి అగ్రహారం గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో జలవనరులు శాఖ అధికారులు సైతం చేతులెత్తేశారు. సాగునీటి సమస్య పరిష్కారంలో కూటమి నాయకులు పూర్తిగా విఫలమయ్యారంటూ రైతులు మండిపడుతున్నారు.

సైన్స్‌తోనే సమాజ ప్రగతి


మాట్లాడుతున్న గొంటి గిరిధర్

ఎచ్చెర్ల క్యాంపస్: సైన్స్‌తోనే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ అన్నారు. అల్లినగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం చెకుముకి సైన్స్ సంబరాలపై 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పరిశోధనలు, నూతన ఆవిష్కరణలపై ప్రాథమిక విద్యలోనే దృష్టిపెట్టాలన్నారు. చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం పార్థసారథి, చెకుముకి సైన్స్ మండల కన్వీనర్ సీపాన నరసింహమూర్తి పాల్గొన్నారు.

సందడే సందడి



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో మంగళవారం వార్షికోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఐఐటీ సూపర్ 60 బ్యాచ్ విద్యార్థులు డ్యాన్సులు, పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బెండి మురళీబాబు మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ప్రతి ఒక్కరూ అత్యున్నత స్థాయికి చేరుకుంటారని చెప్పారు.

వరద బాధితులకు సాయం

అరసవల్లి: విజయవాడ వరద బాధితులకు జిల్లా కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున రూ.65 వేల చెక్కును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి పంపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వండాన శిమ్మన్న, నక్క లక్ష్మీనారాయణ, కోశాధికారి కనుగుల జనార్దనరావు, సహాయ కార్యదర్శి చిన్నాల రాము, ఈసీ మెంబర్స్ జి.గిరిబాబు, కె.రాజారావు, ముఖ్య సభ్యులు డాక్టర్ ఐ.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు హిందీ అవసరం


రాజేంద్రసింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

శ్రీకాకుళం అర్బన్: జాతి ఐక్యతకు, దేశ సమగ్రతకు హిందీ ఎంతో అవసరమని హిందీ భాషా ప్రావీణ్యుడు సూరంపల్లి బ్రహ్మజీ అన్నారు. అరసవల్లిలోని శర్వాణి విద్యాలయలో మంగళవారం హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. హిందీబాషా వ్యాప్తికి, జాతీయ భాషగా గుర్తించుటకు కృషిచేసిన వ్యవహార్ రాజేంద్రసింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు మాట్లాడుతూ సెప్టెంబర్ 14న హిందీ బాషాదినోత్సవం నాడు సెలవురోజు కావడంతో ఇప్పుడీ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో శర్వాణి విద్యాసంస్థ అధినేత అంధవరపు సూరిబాబు, హెచ్ఎం రేఖ, హిందీ టీచర్లు ఎస్.హేమలత, జి.లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫార్మశీలో మెరుగైన విద్యా బోధన


నాక్ ధ్రువీకరణపత్రంతో ప్రిన్సిపాల్, మేనేజ్‌మెంట్ సభ్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఫార్మశీ విద్యలో ఉత్తరాంధ్రలోనే మెరుగైన విద్యా ప్రమాణాలు పాటిస్తూ ముందుకు సాగుతున్నట్లు ఎచ్చెర్లలోని శ్రీవేంకటేశ్వర ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేతఈవీ నాగోజీ అన్నారు. స్థానిక కళాశాల నాక్ (నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సెల్) ‘ఏ’ గ్రేడ్ సాధించిన నేపథ్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి ధ్రువీకరణ పత్రం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, బోధన, ప్లేస్‌మెంట్, విద్యార్థుల ఉన్నత విద్య వంటివి పరిశీలించి నాక్ గ్రేడ్ మంజూరు చేశారని చెప్పారు. భవిష్యత్తులనూ మరింత ఉత్తమ విద్యను అందించటమే తమ లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ సభ్యులు డాక్టర్ బుడుమూరు శ్రీరామ్మూర్తి, డాక్టర్ బీవీఎస్ఎన్ మూర్తి, ఇప్పిలి కిశోర్, డాక్టర్ బీఎస్ రాజా, బి.వంశీ పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి చేయూత


ఆర్థిక సహాయం అందజేస్తున్న కార్మికులు

ఎచ్చెర్ల: అరిణాం అక్కివలసలోని శ్యాంక్రగ్ పిస్టన్స్ ప్లాంట్-3లో అనారోగ్యంతో ఇటీవల కార్మికుడు మురపాన నాగరాజు మృతి చెందాడు. ఇతని కుటుంబానికి ప్లాంట్‌లోని కార్మికులు ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తం రూ. 1.49 లక్షలను ప్లాంట్ ఆవరణలో కార్మికుని తల్లిదండ్రులు శ్రీరాములు, చిలకమ్మలకు మంగళవారం అందజేశారు. ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవటానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్వీ రమణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మెండ శ్రీను, పి.శ్రీనిబాబు, ఎల్.నాగరాజు, జల్లు సురేష్, అశోక్, నాగభూషణరావు, సంతోష్‌కుమార్, శ్రీనివాసరావు, ఎం.సునీల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార ప్రదర్శన

శ్రీకాకుళం అర్బన్: పోషకాలు కలిగి ఉన్న ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవనం సాగించవచ్చునని శ్రీకాకుళం ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్ట్ అధికారి శోభారాణి అన్నారు. కృష్ణా పార్క్ సెక్టార్ పరిధిలోని నానుబాలవీధి 1, 2, వాడవీధి, కానుకుర్తివారి వీధి 1, 2 అంగన్‌వాడీ కేంద్రాలలో మంగళవారం పోషణ మాసోత్సవాలు, మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార ప్రదర్శనను పర్యవేక్షకురాలు పి.సీతామహాలక్ష్మి ప్రారంభించారు. అనంతరం డీవార్మింగ్ డే ర్యాలీ నిర్వహించారు.

హెల్మెట్ తప్పనిసరి

శ్రీకాకుళం క్రైమ్ : ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ వాడాల్సిందేనని, లేదంటే అపరాధ రుసుం కింద రూ. 1035 చెల్లించాల్సి ఉంటుందని ట్రాఫిక్ సీఐ వి.నాగరాజు అన్నారు. ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఏడురోడ్ల కూడలిలో ద్విచక్ర వాహనదారులకు చాక్లెట్లు పంచుతూ హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకపోతే ప్రాణాలకే ప్రమాదమని, ట్రిపుల్ రైడింగ్ శ్రేయస్కరం కాదని సీఐ అన్నారు.

విశ్వకర్మకు విశేష పూజలు


విశ్వకర్మ విగ్రహాన్ని ఊరేగిస్తున్న కమిటీ సభ్యులు


గోవిందపురం గార్డెన్‌లో విశ్వకర్మకు పూజలు


జి.సిగడాం: కంచికామాక్షి అమ్మవారి సన్నిధానంలో విశ్వకర్మకు పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని చంపాగల్లివీధిలో శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ పంచరాత్రి పూజా మహోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని కామాక్షి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ విగ్రహాన్ని ఊరేగించి ప్రతిష్ఠించారు. అనంతరం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వర్ణకార కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పట్నాన రామశంకరరావు, సాతివిల్లి కనకరాజులు మాట్లాడుతూ తమ కులాలను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ స్వర్ణకార సంఘంతో పాటు బంగారు, వెండి వర్తక సంఘం సహాయ సహకారాలతో ఈ నెల 21 వరకు పంచరాత్ర పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

- చాపురం పంచాయతీ గోవిందపురంలోని విశ్వకర్మ గార్డెన్‌లో చలపాక సూర్యారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందరావు, సుగంధం సంజీవరావు ఆచారి, మాజీ కౌన్సిలర్ సింహాద్రి గోపాలకృష్ణ, ఆదుర్తి శ్రీనివాసరావు ఆచారి, మంతిన వాసుదేవాచారి, కొత్తపల్లి చంద్రరావు, ఆనందరావు, గొర్లె వాసుదేవరావు పాల్గొన్నారు.

జి.సిగడాం: పొందూరు–జి.సిగడాం మండలాల విశ్వబ్రహ్మణుల సంఘం ఆధ్వర్యంలో కంచి కామాక్షి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కషాయాలతో తెగుళ్ల నియంత్రణ


కషాయం తయారు చేస్తున్న సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: కషాయాలతో తెగుళ్ల నియంత్రణ సాధ్యమవుతుందని రీజనల్ ప్రకృతి వ్యవసాయాధికారి హేమసుందర్ అన్నారు. ఎచ్చెర్లలోని ప్రకృతి వ్యవసాయ సహజ వనరుల కేంద్రంలో కషాయాల తయారీ విధానాన్ని మంగళవారం పరిశీలించారు. రిసోర్సు పర్సన్ నేతింటి మీనా రైతులకు జిల్లేడు కషాయం తయారీ విధానాన్ని వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా కషాయాల తయారీపై రైతులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది గోవిందరెడ్డి, శ్రీనివాస్, లక్ష్మీనాయుడు, సన్యాసిరావు, తులసి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

శ్రీకాకుళం కల్చరల్: పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందని శ్రీకాకుళం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అన్నారు. కళాశాలలో మంగళవారం కెమిస్ట్రీ, జాగ్రఫీ విభాగాల ఆధ్వర్యంలో ఓ జోన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ జోన్ ప్రభావం వల్ల వాతావరణంలో వస్తున్న మార్పులను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శంకర్‌నారాయణ, డాక్టర్ బి.వినుు, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ పి.సూర్యసునీత, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అకడమిక్ కో–ఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, జాగ్రఫీ విభాగాధిపతి తవుడు, అధ్యాపకులు సీహెచ్ చాందిని, పి.కీర్తి, ఎస్.గీతాకుమారి, ఎం.రోహిణి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత సింగుపురం


ట్రోఫీని అందుకుంటున్న సింగుపురం జట్టు

పొందూరు. స్థానిక కబడ్డీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సింగుపురం జట్టు విజేతగా నిలిచింది. సోమవారం రాత్రి జరిగిన ఫైనల్ పోటీలో కొర్లకోటపై సింగుపురం జట్టు గెలిచింది.

శాంతిభద్రతలు పాటించాలి

ఎచ్చెర్ల: గ్రామాల్లో శాంతిభద్రతలు పాటించాలని లావేరు ఎస్సై జి.లక్ష్మణరావు సూచించారు. మంగళవారం మురపాకలో ట్రాఫిక్ నిబంధనలపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, పెయ్యిల లక్ష్మణరావు, తేనెల సురేష్ కుమార్, జల్లేపల్లి జనార్దన తదితరులు పాల్గొన్నారు.